ఆరు పదుల వయస్సులోనూ తగ్గేదేలే.!

- భోగి పండుగ.. ఆత్మీయ కలయికకు వేదిక
- హోదాలు.. వయోభేదాలు పక్కన పెట్టి..
- ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌తో సందడి చేసిన మాజీ క్రీడాకారులు



ఆర్‌సీసీ మాజీ క్రీడాకారులు

రాజంపేట టౌన్ : ఐదు పదుల వయస్సు దాటితేనే శరీరంలో సత్తువ తగ్గుతూ వస్తుంది. ఇక ఆరుపదుల వయస్సు దాటితే చిన్నపని చేసినా అలసట వస్తుంది. అయితే రాజంపేట క్రికెట్ క్లబ్ (ఆర్‌సీసీ) మాజీ క్రీడాకారుల్లో భోగిపండుగ రోజు అలసట, శారీరక శ్రమ అన్నవి ఏమాత్రం కనిపించవు అంటే అతిశయోక్తి కాదనే చెప్పాలి. అందుకు కారణం చిన్ననాటి క్రీడామిత్రులను కలుసుకోవడమే. సంక్రాంతి సందర్భంగా అపూర్వ సమ్మేళనాల పేరిట చిన్ననాటి మిత్రులు కలుసుకుంటుండటం ఇప్పుడు సర్వసాధారణమైంది. అయితే క్రికెట్ క్రీడ వల్ల పరిచయమైన చిన్ననాటి స్నేహితులు చిన్నప్పుడు వారు క్రికెట్ ఆడిన క్రీడామైదానంలోనే గత ఐదు సంవత్సరాలుగా భోగి పండుగ రోజున సరదాగా క్రికెట్ ఆడి అలనాటి తీపి గుర్తులను నెమరువేసుకుంటున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మాజీ క్రీడాకారులు ప్రతి ఏటా భోగిపండుగ రోజు విధిగా కలుసుకుంటుండటం ప్రత్యేకతను సంతరించుకుంటుంది. ఈ ఏడాది కూడా భోగి పండుగను పురస్కరించుకొని సోమవారం మాజీ క్రికెట్ క్రీడాకారులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రికెట్ మ్యాచ్ ఆడి చిన్ననాటి స్నేహంలోని మాధుర్యాన్ని ఆస్వాదించారు. ఈ మ్యాచ్‌లో ఒక జట్టుకు వడ్డే రమణ కెప్టెన్‌గా వ్యవహరించగా మరో జట్టుకు షేక్ అబ్దుల్లా కెప్టెన్‌గా వ్యవహరించారు. తొలుత బ్యాటింగ్ చేసిన అబ్దుల్లా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన వడ్డె రమణ జట్టు 9 వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేయడంతో మ్యాచ్ టైగా ముగిసింది. ఈ క్రికెట్ మ్యాచ్ ఆడేందుకు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు తరలి రావడం విశేషం. వీరిలో దాదాపు అందరు ఐదు, ఆరు పదుల వయస్సు పైబడిన వారే కావడం మరింత విశేషంగా చెప్పుకోవాలి. నాలుగు దశాబ్దాల క్రితం రాజంపేట క్రికెట్ క్లబ్ (ఆర్‌సీసీ) ఏర్పాటై రాయలసీమలోనే ప్రసిద్ధి గాంచిన క్రికెట్ జట్టుగా గుర్తింపు పొందింది. గత ఐదు సంవత్సరాలుగా ప్రతి ఏడాది భోగి పండుగ రోజున ఆర్‌సీసీ మాజీ క్రీడాకారులు కలిసి క్రికెట్ మ్యాచ్ ఆడేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానం వేదికవుతోంది.

అదే ఆర్‌సీసీ గొప్పతనం



నాలుగు దశాబ్దాల క్రితం రాజంపేట క్రికెట్ క్లబ్ (ఆర్‌సీసీ) ఆవిర్భవించి రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. రెండున్నర దశాబ్దాల పాటు ఆర్‌సీసీ ప్రభ కొనసాగింది. ఎంతో మంది క్రీడాకారులు ప్రతిభను చాటి రాయలసీమకే గుర్తింపు తీసుకొచ్చారు. ప్రతి ఏడాది భోగి పండుగ సందర్భంగా మాజీ క్రీడాకారులందరు కలిసి మ్యాచ్ ఆడుతుండటం ఆర్‌సీసీ గొప్పతనం అని చెప్పాలి.

- పోలా శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్, ఆర్‌సీసీ మాజీ ఆటగాడు, రాజంపేట

ఎంతో గర్వంగా ఉంది



ఆర్‌సీసీ ఆవిర్భావంలో నా భాగస్వామ్యం కూడా ఉండటం ఎంతో ఆనందంగా ఉంది. దాదాపు 40 సంవత్సరాలైనా ఆర్‌సీసీ ద్వారా క్రికెట్ మ్యాచ్‌లు ఆడిన వారిలో ఏ మాత్రం ఉత్సాహం తగ్గలేదు. ఆరు పదుల వయస్సు పైబడినా పాత మిత్రులతో కలిసి క్రికెట్ ఆడేందుకు ఎక్కడెక్కడి నుంచో వస్తున్నారు.

- షేక్ అబ్దుల్లా, ఆర్‌సీసీ మాజీ ఆటగాడు, రాజంపేట

థ్యాంక్ గాడ్



ఏడాదికి ఒకసారి ఆర్‌సీసీ మాజీ క్రీడాకారులు తాము క్రికెట్ సాధన చేసిన మైదానంలోనే కలుసుకుంటుండటం మాటల్లో చెప్పలేని ఆనందకరమైన విషయం. చిన్ననాటి క్రీడా మిత్రులు ఎక్కడ ఉన్నా వ్యయ ప్రయాసలకోర్చి విధిగా భోగి పండుగ రోజు క్రికెట్ మ్యాచ్ ఆడటం కోసం వస్తుండటం చాలా గొప్ప విషయం. ఈ విషయంలో మేము భగవంతుడికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

- దయానంద్, లెక్చరర్, హిందూపురం

ఆర్‌సీసీ పేరు వింటేనే వైబ్రేషన్



ఆర్‌సీసీ ప్లేయర్స్‌లో కొంత మందికి ఆరుపదుల వయస్సు పైబడింది. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు ప్రయాణం చేసి రాజంపేటకు రావాలంటే శారీరకంగా కాస్త అలసటగా కూడా ఉంటుంది. అయితే ఆర్‌సీసీ పేరు వినగానే ఆర్‌సీసీ ద్వారా క్రికెట్ ఆడిన ప్రతి ఒక్కరిలో వైబ్రేషన్స్ వస్తాయి. ఆ వైబ్రేషన్ వల్ల శారీరక శ్రమ దూదిపింజెలా ఎగిరిపోతుంది.

- దేవేంద్రనాథ్, రిటైర్డ్ చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్, తిరుపతి

పోటా పోటీగా బండలాగుడు పోటీలు


బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి


పోటీలలో ప్రథమ బహుమతిని దక్కించుకున్న ఎద్దు

ప్రారంభించిన ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి

రాజంపేట రూరల్ : సంక్రాంతి సంబరాల్లో భాగంగా స్థానిక ఆకేపాటి ఎస్టేట్‌లో సోమవారం ఆకేపాటి లక్ష్మిరెడ్డి, అనసూయమ్మల జ్ఞాపకార్థం వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి బండలాగుడు పోటీలు నిర్వహించారు. వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలోని ఎడ్లు పోటీ పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వ మాజీ వ్యవసాయ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆకేపాటి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలను వీక్షించేందుకు వచ్చిన వందలాది మందితో ఆకేపాటి ఎస్టేట్‌లో పండుగ వాతావరణం వెల్లివిరిసింది. ప్రజలందరికీ ఆకేపాటి సోదరుడు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి భోజన సదుపాయం కల్పించారు. వైఎస్సార్ జిల్లా ఆలంఖాన్‌పల్లికి చెందిన రెడ్డిచెర్ల వెంకట్రామిరెడ్డి, రూకవారిపల్లికి చెందిన విద్య ఓబుల్‌రెడ్డిల ఎడ్లకు ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, వైఎస్సార్ జిల్లా లసింగాయపల్లికి చెందిన మేడా వంశీరెడ్డి, తుడుమలదిన్నెకు చెందిన చందా హేమంత్‌రెడ్డిల ఎడ్లకు ద్వితీయ బహుమతిగా రూ.40 వేలు, వైఎస్సార్ జిల్లా బాలయ్యగారిపల్లికి చెందిన నంద్యాల విష్ణువర్దన్‌రెడ్డి ఎడ్లకు తృతీయ బహుమతిగా రూ.30 వేలు, వైఎస్సార్ జిల్లా పెండ్లిమర్రి మండలం తిప్పిరెడ్డిపల్లికి చెందిన వడ్డెమాను విశ్వనాథరెడ్డి ఎడ్లకు నాలుగవ బహుమతిగా రూ. 20వేలు, వైఎస్సార్ జిల్లాలోని ఖాదర్‌ఖాన్ కొట్టాలకు చెందిన డి.భావనకు చెందిన ఎడ్లకు 5వ బహుమతిగా రూ.10 వేలు అందజేశారు. పోటీలో పాల్గొన్న మిగతా ఎడ్లకు రూ.5వేలు చొప్పున ఎమ్మెల్యే ఆకేపాటి అందజేశారు. ఈ వేడుకల్లో టీటీడీ మాజీ బోర్డు మెంబర్ మాసీమ బాబు, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన హరీష్‌కు సత్కారం


హరీష్‌ను సత్కరిస్తున్న హెడ్మాస్టర్ రామ్మోహన్, ఉపాధ్యాయులు

మైదుకూరు : నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ అండర్-17 జంప్ రోప్ పోటీల్లో బంగారు, వెండి పతకాలను సాధించిన మైదుకూరు జెడ్పీ బాలుర హైస్కూల్ విద్యార్థి హరీష్‌ను సోమవారం అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. నేపాల్‌లో ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు అంతర్జాతీయ సౌత్ ఏషియన్ స్థాయిలో ఇండో-నేపాల్ జంప్‌రోప్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో మైదుకూరు బాలుర హైస్కూల్‌కు చెందిన తప్పెట్ల వీర హరీష్ అనే విద్యార్థి భారత జట్టు సభ్యుడుగా పాల్గొని సైక్లింగ్ నైపుణ్యం, డబుల్ ఆర్మ్ విభాగాల్లో పాల్గొన్నాడు. ఈ పోటీలో మంచి ప్రతిభ కనబరిచిన హరీష్ సైక్లింగ్ నైపుణ్యంలో వెండి పతకం, డబుల్ ఆర్మ్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించాడు. సోమవారం పాఠశాల హెడ్మాస్టర్ గోశెట్టి రామమోహన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బ్యాండ్ మేళంతో విద్యార్థికి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్టీయూ నాయకులు వై.వెంకటసుబ్బయ్య, టీకే సురేష్, వ్యాయామ ఉపాధ్యాయినులు వినోనియ రాణి, చంద్రావతి, ఉపాధ్యాయులు బాల గంగాధర్, రవిప్రకాష్, మునెయ్య, ఆనందరావు, ఆవుల శ్రీనివాసులు, స్వర్ణలత, రవీంద్రారెడ్డి విద్యార్థి హరీష్‌ను అభినందించారు.

పార్టీ పురోభివృద్ధికి కృషి చేయండి


నాయకులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి

బద్వేలు అర్బన్ : ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వైఎస్సార్‌సీపీ పురోభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడుగా, జిల్లా కార్యదర్శిగా నియమితులైన జి.సుందర్‌రామిరెడ్డి, తోట నాగేశ్వర్‌రావులను సోమవారం నెల్లూరు రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వాకమళ్ల మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. వివిధ పదవుల్లో నూతనంగా నియమితులైన వారు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుత్తా శ్రీరాములు, ఆయా కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు కేశవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు సత్యనారాయణ, బండి చెన్నయ్య, మౌలాలి, వార్డు ఇన్‌చార్జ్ వివేక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గజ వాహనంపై మాధవరాయుని ఊరేగింపు


ప్రత్యేక రథంలో శ్రీదేవి, భూదేవి సమేత మాధవరాయస్వామిని ఊరేగిస్తున్న భక్తులు

మైదుకూరు : మైదుకూరులో శ్రీలక్ష్మీ మాధవరాయస్వామి ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో శ్రీలక్ష్మీ మాధవరాయస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూల అలంకారం నిర్వహించి పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీదేవి, భూదేవి సమేత మాధవరాయస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి ఆలయంలో కొలువుతీర్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు పూజలు చేశారు. సాయంత్రం ఆలయ చైర్మన్ బండి బెల్లం సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక రథంలో శ్రీదేవి, భూదేవి సమేత మాధవరాయస్వామిని గజవాహనంపై మేళ తాళాలతో పురవీధుల్లో ఊరేగించారు. ఇంటింటి వద్ద భక్తులు స్వామిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించారు. ఈ సందర్భంగా మహిళల కోలాటం ఆకట్టుకుంది.

అన్నప్రసాదం పంపిణీ

ప్రొద్దుటూరు : స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో కొనసాగుతున్న అన్నప్రసాద వితరణకు సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు శివోహం అన్నప్రసాద సేవా సంఘం చైర్మన్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణానికి చెందిన గాండ్ల సంతోష్‌కుమార్, మాధవి దంపతుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మురుకూటి సూర్యనారాయణరెడ్డి, విష్ణు నారాయణ, విజయకుమార్, వెంకటేశ్వరరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, భాస్కర్, దేవానంద్ పాల్గొన్నారు.


భోజనం వడ్డిస్తున్న దాతలు

క్లుప్తంగా

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు


నిందితుడితో ఏఎస్ఐ నాగేంద్రప్రసాద్

చాపాడు : మండలంలోని మొర్రాయిపల్లె క్రాస్ రోడ్డు వద్ద దొంగతనానికి పాల్పడిన కోపెర్ల ప్రసన్న కుమార్ అనే వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు ఏఎస్ఐ టి.నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఈ నెల 6వ తేదీన మొర్రాయిపల్లె గ్రామానికి చెందిన బిర్రు చెంద్రాయుడు అనే వ్యక్తి ఇంట్లో రూ.2లక్షలు విలువ చేసే బంగారు చోరీకి గురైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టగా ఇదే గ్రామానికి చెందిన ప్రసన్న కుమార్ దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. సోమవారం నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి రూ.2లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా జడ్జి రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు.

సంప్రదాయ దుస్తుల పోటీలు


పోటీలో పాల్గొన్న చిన్నారులు వినీశ, ప్రజ్వల్

ప్రొద్దుటూరు : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సంప్రదాయ దుస్తుల పోటీలు నిర్వహించారు. ఇందులో బాలుడు ప్రజ్వల్‌కు ప్రథమ బహుమతి, బాలిక వినీశకు ద్వితీయ బహుమతి అందించారు. విశ్వనాథుల పవన్ కుమార్, సౌమ్యప్రియ దంపతులకు చెందిన ఈ ఇరువురు చిన్నారులు గతంలో పలు అవార్డులు సాధించారు. ప్రజ్వల్ నోబుల్ వరల్డ్ రికార్డు, వినీశ ఇండియా బుక్ ఆఫ్ రికార్డు నోబుల్ వరల్డ్ రికార్డు, ఇంటర్నేనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు, కలాం వరల్డ్ రికార్డు అండ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

రేపు టంగుటూరులో పార్వేట

రాజుపాళెం : మండల పరిధి టంగుటూరు గ్రామంలోని శ్రీసోమేశ్వరస్వామి ఆలయంలో బుధవారం పార్వేట, గ్రామోత్సవం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కె.రామచంద్రాచార్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13న భోగి పండుగ సోమవారం నాడు స్వాములకు ప్రత్యేక పూజలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 14న సంక్రాంతి సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు దువ్వూరు మండలంలోని మురళీనగర్ కోలాటం మహిళా బృందంచే కోలాటం, 15న కనుమను పురస్కరించుకుని బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు పార్వతీ, పరమేశ్వరుల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామస్తులంతా కలిసి ఈ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, విజయంతం చేయాలని కోరారు. గ్రామోత్సవం వెంట ప్రొద్దుటూరు కళాకారులచే చెక్కభజన, జమ్మలమడుగు శక్తి భద్రకాళి బృందం కళా ప్రదర్శన ఉందన్నారు. అలాగే మదనగోపాలస్వామి ఆలయంలో రుక్మిణి, సత్యభామ సమేత మదనగోపాలస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఆశీనులు చేసి వైభవంగా ఊరేగించనున్నట్లు వివరించారు.

మున్సిపల్ నిధులతో మార్కెట్ నిర్మించాలని చెప్పడమేంటి?

- కూటమి ప్రభుత్వం రూ.320 కోట్ల పనులు రద్దు చేసింది
- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


ప్రభుత్వం జారీ చేసిన పత్రాన్ని చూపుతున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేయించి నిర్మాణంలో ఉన్న కూరగాయల మార్కెట్‌ను, మున్సిపల్ నిధులతో పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశించడం ఏమిటని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రశ్నించారు. ఆయన సోమవారం దొరసానిపల్లెలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చాలా ఏళ్లుగా ప్రొద్దుటూరు మార్కెట్ అధ్వానంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని, ముఖ్యంగా మహిళల పరిస్థితి దయనీయంగా ఉండేదన్నారు. ప్రజల అభిప్రాయం మేరకు ఈ పరిస్థితులను గమనించి జగనన్న ప్రభుత్వ హయాంలో రూ.52 కోట్లతో కూరగాయల మార్కెట్‌ను మంజూరు చేయించామన్నారు. టెండర్ పూర్తయ్యాక సుమారు తమ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ.18 కోట్ల పనులు జరిగాయన్నారు. మరింత మెరుగైన సౌకర్యాల కోసం మార్కెట్ నిర్మాణానికి అంచనా వ్యయాన్ని రూ.60 కోట్లకు పెంచడం జరిగిందన్నారు. జీఎస్టీ పోను కాంట్రాక్టర్ రూ.50 కోట్ల పనులు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వం చేయాల్సింది ఇంకా రూ.30 కోట్ల పనులు మాత్రమేనన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగా లేదని చెప్పి కూరగాయల మార్కెట్ నిర్మాణాన్ని మున్సిపల్ నిధులతోనే నిర్మించుకోవాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. కౌన్సిల్ ఆమోదం ద్వారా నిర్ణయం తీసుకుని తమకు పంపాలని ప్రభుత్వం అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ప్రజలపై రూపాయి కూడా భారం వేయకుండా మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వం మిగిలిన నిర్మాణాన్ని పూర్తి చేయలేక మున్సిపల్ నిధుల ద్వారా నిర్మించుకోవాలని చెప్పడం సరైనది కాదన్నారు. ప్రజలు చెల్లించే వివిధ పన్నుల వచ్చే ఆదాయంతో మార్కెట్‌ను నిర్మించాలని చెబుతున్నారన్నారు. వాస్తవానికి మున్సిపాలిటీలో ఆర్థిక పరిస్థితి బాగ లేదన్నారు. అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలకు గాను నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. మున్సిపల్ నిధుల ద్వారా మార్కెట్‌ను నిర్మించడం అన్యాయమని, దుర్మార్గమైన చర్య అన్నారు.

రూ.320 కోట్ల పనులు రద్దు చేశారు

జగనన్న ప్రభుత్వ హయాంలో తాగునీటి పైపులైన్ నిర్మాణానికి రూ.160 కోట్లు, డ్రైనేజీ కాలువల ఆధునీకరణకు రూ.160 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. కరోనా పరిస్థితుల కారణంగా తమ ప్రభుత్వం వచ్చిన రెండు మూడేళ్ల వరకు పరిస్థితులు చక్కబడలేదన్నారు. రామేశ్వరంలోని వాటర్ ట్యాంక్‌ను ఈ పనుల్లో భాగంగానే తొలగించారన్నారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ పనులను రద్దు చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 25 శాతం లోపు జరిగిన కాంట్రాక్టు పనులను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రభుత్వంతో చర్చించి రూ.320 కోట్ల పనులను మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ ఆయిల్ మిల్‌ఖాజా, ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, జయంతి, లావణ్య, నూకా నాగేంద్రారెడ్డి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్శల భాస్కర్‌రెడ్డి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పస్పేటి కాశయ్య, జంగమయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి పాల్గొన్నారు.



ద్వితీయ వర్ధంతి



జననం 1951 | మరణం 14-01-2023

బొల్లవరం, ప్రొద్దుటూరు. 1951-2023

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ... కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మా ఇంటి మహాలక్ష్మి ... గారు దైవసన్నిధికి చేరి రెండు సం॥ పూర్తి అయిన సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాము.

జట్లు భర్త : పోరెడ్డి వెంకటనారపురెడ్డి (నారాయణరెడ్డి)

కుమార్తెలు	అల్లుళ్లు	మనుమళ్లు/మనుమరాండ్రు
	వంపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి (ప్రొద్దుటూరు)	
	వంపల్లి వెంకటమురళినాథరెడ్డి (ప్రొద్దుటూరు)	
	ముక్కమల్ల మధుసూదన్‌రెడ్డి (పాలూరు)	
	పెరిగిరెడ్డి అమరేశ్వరరెడ్డి (కడప)	

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DISTANCE EDUCATION

B.Com, B.Com (Comp.Sci)BBA, B.Sc, M.Sc, MBA, B.Tech (LE) Failed / Discontinue Students. Contact Cell: 82474 57565.

REALSTATE

LAND FOR SALE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్, ఇన్నర్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ,మంగళగిరి,తాడికొండ,రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర॥ 9948779955

PLAT FOR SALE

సంక్రాంతి బంపర్ ఆఫర్. 20 గ్రాములు గోల్డ్+ ఫ్రీ రిజిస్ట్రేషన్ తిరుపతి సమీపం లో Airport 6లైన్స్ హైవే IIT, IISER, Electronics & IT హబ్ దగ్గర్లో Bankలోన్ & రిసార్ట్స్‌లో డిస్కౌంట్‌తో Govt. Approved ప్లాట్స్ కలవు. 9700877999.

SERIVCES

ASTROLOGY

ICAS వైజాగ్ జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లొమో కోర్సులు ఆన్‌లైన్‌లో నేర్పబడును. అడ్మిషన్లు ప్రారంభము. Ct. : జి.శ్రీనివాస్. ఫోన్ : 99666 68659 www.icasindia.org.

WANTED

UTI MF/ ITSL IT PAN CARD నందు అటెండర్లుగా ఉండుటకు వయస్సు నం॥ 25 లోపు వుండి 10 వ తరగతి చదివిన భార్య భర్త కావలెను. ఆధార్ కార్డ్ తో సంప్రదించండి : AVS Chandra Reddy, 21-10,1st Floor,LED ప్రక్కన, Gunta Bazar Kadapa.

మీ ఇంటి వద్దనే ఉంటూ మీ మొబైల్ ద్వారా ప్రతి రోజు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3,500 సంపాదించుకోండి. వివరాలకు వాట్సాప్‌లో Hi అని మెసేజ్‌చేసి కాల్ చేయండి. 82478 08801.

వృద్ధులను కాచు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు,ఫ్రీ రూం+భోజనం.HYD.8317512185

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

గమనిక

సంక్రాంతి శుభాకాంక్షలు

స్పెషల్ ఫీచర్

విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి



విద్యుత్ బిల్లులు తగలబెడుతున్న సీపీఎం నాయకులు

పోరుమామిళ్ల : పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం నాయకులు విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో వేసి కాల్చారు. ఆ పార్టీ మండల కార్యదర్శి భైరవప్రసాద్, జిల్లా కమిటీ సభ్యురాలు గౌసియా బేగం, బీబీ, లూర్దు మేరీ, ఓబులమ్మ, ఓబులయ్య, ఆంధ్రయ్య, పుల్లయ్య, ఫాతిమా పాల్గొన్నారు.

అట్లూరు : మండలంలోని దేవనగర్‌లో సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సీపీఎం ఆధ్వర్యంలో భోగిమంటల్లో విద్యుత్ బిల్లులను వేసి దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి.చాంద్‌బాషా, మండల కార్యదర్శి ఇ.రమణ, రవిచంద్ర, దుర్గమ్మ, స్వప్న, గురమ్మ, సుభద్ర పాల్గొన్నారు.



సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించుకోవాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని డాక్టర్ కవితా ప్రసన్న పేర్కొన్నారు. స్థానిక దేవాంగ కల్యాణ మండపంలో సోమవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా దేవాంగ సంక్షేమ సంఘం, కల్యాణ మండపం ఆధ్వర్యంలో దేవాంగ మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వుట్టి నాగశయనం మాట్లాడుతూ కులబాంధవులు, దాతల సహకారంతో 15 ఏళ్లుగా రంగవల్లుల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. 100 మంది మహిళలు పాల్గొనగా మొదటి బహుమతి రామసుజాతకు రూ.6 వేల విలువ చేసే కుక్కర్‌ను బత్తల వెంకటసుబ్బయ్య, ద్వితీయ బహుమతి లక్ష్మీప్రసన్నకు రూ.5 వేల విలువ చేసే కుక్కర్‌ను పుచ్చగింజల రంగారావు, తృతీయ బహుమతి వెంకటలక్ష్మీకి రూ.4 వేల విలువ చేసే కుక్కర్‌ను సోమశేఖరరావు అందించారు. అలాగే పాల్గొన్న వారందరికీ రూ.600 విలువ చేసే వస్తువులను పంపిణీ చేశారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా వీహెచ్‌పీ నాయకుడు మల్లిఖార్జునరావు, లక్ష్మీదేవి, లక్ష్మీ, భాగ్యలక్ష్మీ వ్యవహరించారు. దేవాంగ సంక్షేమం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మాడిశెట్టి శివప్రసాద్‌ను సత్కరించారు. కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం కార్యదర్శి గిద్దలూరు ఈశ్వరయ్య, ట్రెజరర్ కాటం రామకృష్ణ, వుట్టి లక్ష్మీనారాయణ, వీరప్రసాద్, వేణుగోపాల్, కళ్యాణమండపం అధ్యక్షుడు రెడ్డిచంద్రశేఖర సుబ్రహ్మణ్యం, వుట్టి వీరయ్య, వెంకటసుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు

కామనూరులో..

ప్రొద్దుటూరు రూరల్ : కామనూరు గ్రామంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొని భోగి మంటలు వేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రకరకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. 15 ఏళ్లలోపు బాలుర కబడ్డీ పోటీల్లో 15 జట్లు పాల్గొనగా కామనూరు గ్రామానికి చెందిన శివ బ్యాచ్ ప్రథమ స్థానంలో నిలిచి రూ.3 వేలు నగదు బహుమతి గెలుపొందారు. రెండో స్థానంలో చెన్నమరాజుపల్లె గ్రామానికి చెందిన పవన్ బ్యాచ్ రూ.2 వేలు, మూడో స్థానంలో మాచనపల్లె గ్రామానికి చెందిన చరణ్ బ్యాచ్ రూ.1000 అందుకున్నారు. ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పందెంలో మొత్తం 30 మంది పాల్గొనగా అందులో చెన్నమరాజుపల్లె గ్రామానికి చెందిన సుబ్బరాయుడు మొదటి విజతగా నిలిచి రూ.5 వేల నగదు బహుమతి గెలుపొందారు. రెండో స్థానంలో నాగాయపల్లె గ్రామానికి చెందిన రామాంజనేయులు రూ.3 వేలు గెలుపొందారు. స్లోబ్ బైక్ పోటీల్లో 40 మంది పాల్గొనగా అందులో కర్నూలు జిల్లా కోవెలకుంట్ల మండలం కల్లగట్లు గ్రామానికి చెందిన రామసుబ్బయ్య ప్రథమ స్థానంలో నిలిచి రూ.3 వేల నగదు బహుమతి గెలుపొందారు. రెండో స్థానంలో నక్కలదిన్నె గ్రామానికి చెందిన కమాల్‌కు రూ.2 వేల నగదు అందించారు. రాత్రి 7 గంటల నుంచి రేలా రేలారే ఆర్కెస్ట్రా కార్యక్రమం అందరినీ అలరించింది.

రాజుపాళెం : మండలంలోని వెంగళాయపల్లె గ్రామంలో సోమవారం రాత్రి రాజుపాళెం మన గ్రోమోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన వచ్చింది. గ్రామంలోని రామాలయం ఆవరణలో నిర్వహించిన ఈ పోటీలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగవల్లులను ఎంతో అందంగా తీర్చిదిద్దారు. గెలుపొందిన మహిళలకు మన గ్రోమోర్ ఏరియా మేనేజర్ గంగయ్య బహుమతులు అందించారు. రాజుపాళెం మన గ్రోమోర్ మేనేజర్ లక్ష్మీరాజు, ఫీల్డ్ ఆఫీసర్ చంద్ర పాల్గొన్నారు.





సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనం

బద్వేలు అర్బన్ : సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనమే సంక్రాంతి పండుగ అని మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి, ఎంపీడీఓ డి.మల్లేశ్వరిలు పేర్కొన్నారు. సోమవారం బద్వేల కళాపీఠం ఆధ్వర్యంలో పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయ సభా భవనంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలకు చిన్నతనం నుంచే మన సంస్కృతి, సంప్రదాయాల గురించి అవగాహన కల్పించాలన్నారు. తొలుత జెడ్పీ హైస్కూల్ ఆవరణలోని బద్వేన కవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం సంగీతావధానం నిర్వహించారు. కార్యక్రమంలో బద్వేన కళాపీఠం అధ్యక్షుడు గంగసాని సాంబశివారెడ్డి, ప్రముఖ అవధాని యలమర్తి మధుసూదన్, సభ్యులు కోటపాటి ఓబులేసు, సి.రామచంద్రారెడ్డి, బి.శంభుప్రసాద్, మురా సుధాకర్, కళాపీఠం ఉపాధ్యక్షుడు సి.వి.నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారిని సన్మానిస్తున్న అధికారులు, కళాపీఠం సభ్యులు







వేడుకగా సంక్రాంతి సంబరాలు



సాయిరాజేశ్వరి కాలనీలో భోగిమంట



ఎలైట్ అవెన్యూ అపార్ట్‌మెంట్‌లో బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. స్థానిక సాయిరాజేశ్వరి కాలనీలో సంక్రాంతి సంబరాలను పల్లె వాతావరణాన్ని తలపించేలా జరిపారు. భోగిమంటలు, ఆటల పోటీలు, చిన్నారులకు భోగిపళ్లు వేసి ఆశీర్వదించారు. మంగళవారం సంక్రాంతి సందర్భంగా షటిల్ పోటీలు, హరిదాసు వేషధారణలు, రంగవల్లుల పోటీలు, సాయంత్రం సంప్రదాయ దుస్తుల వేషధారణ పోటీలు, బుధవారం కబడ్డీ పోటీలు, పార్వేట ఉత్సవం, ఎద్దుల బండ్లు, గుర్రాల ఊరేగింపు నిర్వహించనున్నారు. ఎలైట్ అవెన్యూ అపార్ట్‌మెంట్‌లో భోగి పండుగ సందర్భంగా భోగిమంటలు వేశారు. మహిళలకు రంగవల్లుల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

కమనీయం.. గోదాదేవి కల్యాణం

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలోని పలు ఆలయాల్లో సోమవారం గోదాదేవి, రంగనాయకుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బొల్లవరంలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి, శ్రీకృష్ణుని కల్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరునికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం కల్యాణ వేదికపై శ్రీకృష్ణుడు, గోదాదేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ఆశీనులను చేశారు. సుముహూర్తంలో భక్తజనులు తిలకిస్తుండగా వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య ముత్యాల తలంబ్రాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వినియోగం చేశారు. పాతమార్కెట్‌లోని లలితాదేవి, రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేకువజామున లలితాదేవి, రతనాల వేంకటేశ్వరస్వామికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోదాదేవి రంగనాయకుల స్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అలంకరణ చేసి సుముహూర్తంలో కల్యాణోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిపారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినయోగం జరిగింది. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీలక్ష్మీసమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహించారు. గోదాదేవి రంగనాయకుల కల్యాణాన్ని అట్టహాసంగా జరిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణోత్సవంలో గోదాదేవి, రంగనాయకులస్వామి

కమనీయంగా గోదాదేవి కల్యాణం

పోరుమామిళ్ల : పట్టణంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం భోగి పండుగను పురస్కరించుకుని శ్రీ గోదాదేవి, రంగనాయక స్వామి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. కల్యాణ క్రతువును వేద పండితుడు కిశోర్‌శర్మ జరిపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ భక్తులు హాజరయి జయప్రదం చేశారు. భక్తులకు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రమణ్యం, రత్న, జనార్దనశెట్టి తీర్థప్రసాదాలు అందచేశారు.





వీరభద్రస్వామి సన్నిధిలో అన్నదానం

– అల్లాడుపల్లె దేవస్థాన ఉత్సవ కమిటీ నియామకం

చాపాడు : మండల పరిధిలోని అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి సన్నిధిలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి అన్న సత్రంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భోగి పండుగ పురస్కరించుకుని అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ వీర నారాయణ యాదవ్, ఈఓ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

దేవస్థాన ఉత్సవ కమిటీ నియామకం:

మండలంలోని ముఖ్య పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె శ్రీవీరభద్రస్వామి దేవస్థాన సన్నిధిలో సంక్రాంతి, మహా శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఉత్సవ కమిటీని దేవదాయ శాఖ నియమించినట్లు ఆలయ ఈఓ మారుతి ప్రసాద్ తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులుగా పెరుగు వీరనారాయణ యాదవ్, ఆర్.వీరారెడ్డి, జీసీసీ వీరారెడ్డి, పార్వతి, ఆదిలక్ష్మీ, పావని,మహేశ్వర్‌రెడ్డి, గుర్రమ్మ,జగన్నాథ్, శ్రీకళ, నరేంద్రశర్మ నియమితులైనట్లు ఈఓ తెలియజేశారు.



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

ఏ హామీ అమలు చేయలేదు



మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డికి స్వీట్లు అందిస్తున్న పోరెడ్డి నరసింహారెడ్డి

ప్రొద్దుటూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాజిక పింఛన్ల పంపిణీ మినహా మరే హామీని అమలు చేయలేదని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోరెడ్డి నరసింహారెడ్డి అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయన సోమవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని కలిసి స్వీట్లు అందించారు. ఈ సందర్భంగా పోరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో అప్పుడే నిరసన వ్యక్తమవుతోందన్నారు. తనకు ఈ పదవి ఇప్పించిన పార్టీ నేతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పోరెడ్డి వెంట గోపల్లె సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, గుద్దేటి రాజారాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి ఉన్నారు.

రాచమల్లుకు సంకాంత్రి శుభాకాంక్షలు

ఆప్కాబ్ మాజీ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, రాజారాంరెడ్డి సోమవారం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట ఎంపీటీసీలు గోపాల్, బాషా ఉన్నారు.



